మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం | 11 | జూన్ | 2023 | పేజీలు : 7



# గ్రామాలకు ఆధ్యాత్మిక శోభ

**మంత్రి జగదీష్ రెడ్డి**



**పెద్దఅడిశర్లపల్లి, జూన్ 10(మనం న్యూస్) :** గ్రామాలకు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. పిఏపల్లి మండలం దుగ్యాల గ్రామంలో దేవాదాయ,ధర్మాదాయ శాఖా ఆధ్వర్యంలో 50 లక్షలతో నిర్మించిన నూతన శ్రీశ్రీశ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయాన్ని మంత్రి జగదీష్ రెడ్డి , దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సర్వ మతాలను సమానంగా గౌరవించడమే కారణమని వారు కొనియాడారు. ఎటువంటి వివక్ష లేకుండా తెలంగాణా రాష్ట్రంలో ప్రార్థన మందిరాల నిర్మాణాలకు, పునరుద్ధరణకు, నిర్మాణాలకు 2లో...

# నిధుల కొరత ఖర్చుల మోత




**దశాబ్ధి ఉత్సవాలకు అరకొర నిధులు**
**తలలు పట్టుకుంటున్న పలు శాఖల అధికారులు**
**రాష్ట్ర ఆవిర్భావ వేడుకల పేరిట సర్కార్ హంగామా**
**లబోదిబోమంటున్న కిందిస్థాయి ప్రజా ప్రతినిధులు**

## దస్త్రాలో మగ్గుతున్న రూ. 3.70 కోట్లు

**సూర్యాపేట, జూన్ 10 (మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు గడిచి 10వ వసంతంలోకి అడుగు వేస్తున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దశాబ్ధి ఉత్సవాల సంబురాలను రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా వేడుకలను నిర్వహించాలని సూచించిన విషయం తెలిసిందే..... దీనిలో భాగంగా గడిచిన 9 సంవత్సరాలలో తెలంగాణ వివిధ రంగాలలో సాధించిన పురోగతిని పలు అంశాలను ప్రజలకు తెలియజేసేలా 21 రోజులపాటు దశాబ్ధి వేడుకలను నిర్వహిస్తువస్తున్నారు...... ఇక్కడివరకు భాగానే ఉన్న గ్రామ, మండల, పట్టణాలలో నిర్వహించే వేడుకలు...... అటు అధికారులకు ఇటు స్థానిక ప్రజాప్రతినిధులకు తలనొప్పిగా మారిందనటంలో సందేహంలేదు..... కారణం ఏమిటంటే అరకొర నిధులతో ఈ దశాబ్ధి ఉత్సవాలు జరపాలంటే ఖర్చుల మోత అంత ఇంత కాదని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నారు..... దశాబ్ధి ఉత్సవాలల వేడుకలకు నిర్వహించే ఖర్చు ఎక్కడినుండి తెవాలంటు కొందరు ప్రశ్నిస్తున్నారు...... రాష్ట్ర సర్కార్ 21 రోజుల ఉత్సవాలకు సంబంధించి ఖర్చుల నిమిత్తం జిల్లాకు రూ.3.70కోట్లు నిధులు కేటాయించింది....... ఈ నిధులను విడుతల వారిగా ఖర్చులను అంచన వేసి విడుదల చేస్తున్నామని అధికారులు చెబుతుంటే..... అవేవి తమకు సరిపోవడంలేదని, అటు మున్సిపల్ పరిధిలో, గ్రామ, మండలాలలో, 2లో...

### ఉత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రూ. 3.70 కోట్లు కేటాయింపుః సిపిఓ

దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకుగాను రాష్ట్ర సర్కార్ ఇప్పటికే రూ. 3.70 కోట్లను జిల్లాకు కేటాయించినట్లు జిల్లా ప్రణాళిక అధికారి వేంకటేశ్వర్లు తెలిపారు... అయితే గ్రామ, పట్టణ ప్రాంతాలలో నిర్వహించే వేడుకలకు అయ్యే ఖర్చును ప్రభుత్వం రోజువారిగా కేటాయింపులు జరుపుందని స్పష్టం చేశారు. వేడుకల నిర్వాహణలో భాగంగా ఎప్పటికప్పుడు అయ్యే ఖర్చులను పరిశీలించి విడుతల వారిగా ఆయా శాఖలకు నిధులు విడుదల చేస్తున్నామని మనం ప్రతినిధితో పేర్కొన్నారు.....

# ఆధిపత్య పోరు కోసం ప్రతిపక్షాల పాదయాత్రలు

**– శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**నల్గొండ, జూన్ 10 ( మనం ప్రతినిధి ):** నల్గొండలోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల పాద యాత్రలు ఆధిపత్య పోరు కోసం తప్ప ప్రజల కోసం కాదు. రేవంత్, బండి సంజయ్ పాదయాత్రలు చేసి అలసిపోయారు.కాంగ్రెస్ పార్టీ సి ఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్న డిండి ప్రాంతంలో రెండు పంటలకు నీరు ఇచ్చింది ఆయనకు కనపడడం లేదా.ఎస్.ఎల్ .బీ.సీ టన్నెల్ లో ఎన్నో సాంకేతిక సమస్యలతో నాలుగేళ్లుగా శ్రీశైలం నీటితో నిండుతోంది.ఖిఔఆఇ టన్నెల్ ఇంకా 9 కి.మీ వర్క్ మాత్రమే మిగిలి ఉంది.డిండి ఎత్తి పోతల పథకానికి కేసీఆర్ గారే రూపకర్త. 6190 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభించి,2882 కోట్ల 21 లక్షల రూపాయలను ఖర్చు చేసి పూర్తి చేసిన ఘనత కేసీఆర్ గారిది . కాంగ్రెస్ పార్టీ హాయాంలో కాలువలు తవ్వి వదిలి పెడితే బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసి నీళ్లు తెచ్చింది.తిక్కల భట్టి చెప్పేవి అన్ని అసత్యాలు. పూర్తి చేస్తున్న ఘనత 2లో...

# స్వరాష్ట్రంలో సుపరిపాలన

- –ప్రజలకు చేరువగా వికేంద్రీకరణతో పాలన
- –జిల్లాగా రూపాంతరం చెందాకా లబ్ది పొందిందే యాదాద్రి భువనగిరి
- –అభివృద్ధిలో అధికారుల పాత్ర అమోఘం
- –పిడికిలెత్తిన చేతులే హారతులు పడుతున్నాయి
- –ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు నిదర్శనం
- –దశాబ్ది ఉత్సవాలు అంబరాన్ని అంటుతున్నాయి
- – మంత్రి జగదీష్ రెడ్డి




**భువనగిరి, జూన్ 10 (మనం న్యూస్):** స్వరాష్ట్రంలో సుపరిపాలనకు కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రం చక్కటి తార్కాణమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. వికేంద్రీకరణతో పాలనను ప్రజల చెంతకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే నని ఆయన కొనియాడారు. కొత్తగా జిల్లాలుగా రూపాంతరం చెందిన జిల్లాల్లో ఎక్కువగా ప్రయోజనం కలిగింది భోనగిరి యాదాద్రి జిల్లాకే నని ఆయన చెప్పారు. రాష్ట్రవతరణ దశాబ్దిఉత్సవాలలో బాగంగా శనివారం భోనగిరి యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సుపరిపాలనా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, గాధరి కిశోర్ కుమార్, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూ నాయక్, మున్సిపల్ చైర్మన్లు ఆంజనేయులు, వెన్ రాజు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ సిఇఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వివిధ సంఘాల ప్రతినిధులు, నూతన గ్రామ పంచాయితీల సర్పంచ్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి లో అధికారుల పాత్ర ఆమోఘమని ఆయన ప్రశంశించారు. 2014 కు పూర్వం విద్యుత్ శాఖా పై 2లో...

# స్వరాష్ట్రంలో సుపరిపాలన

(మొదటి పేజీ తరువాయి)

పిడికిలెత్తిన చేతులే దశాబ్దిఉత్సవాలలో హారతులు పడుతున్నారన్నారు. అందుకు విద్యుత్ సబ్ స్టేషన్లపై దాడులు చేసి అధికారులను బందించిన ప్రజలే విద్యుత్ విజయోత్సవ వేడుకల్లో నుదుట కుంకుమ దిద్ది హారతులు పట్టిన ఉదంతమే ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు నిదర్శనమన్నారు. ప్రజలు, అధికారులు కలిసి సాధించిన ఫలితాలను ఉత్సవాలుగా నెమరువేసుకోవడం, కలిసి సంబురాలు చేసుకోవడం ఎక్కడా ఉండదని, ఒక్క తెలంగాణలోనే సాధ్యమైందని ఆయన చెప్పారు. 21 రోజులు నిర్వహించుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. నూతన జిల్లాల ఏర్పాటులో ఎక్కువ లాభపడింది యాదాద్రి భువనగిరి జిల్లా అని అన్నారు. నూతనంగా నిర్మించిన జిల్లా కలెక్టరేటు సముదాయాన్ని చూసి ఇతర రాష్ట్రాల సందర్శకులు కలెక్టరేటా లేక సచివాలయమా అని ఆశ్చర్యపోతున్నారని అన్నారు. గత వారం రోజులుగా వివిధ శాఖలు జరుపుకుంటున్న ఉత్సవాలు రాష్ట్ర ప్రగతిని సూచిస్తున్నాయని అన్నారు. ఇవ్వాళ నిర్మించుకున్న రైతు వేదికల వద్ద వ్యవసాయ సాగు ఉత్సవాలను చేసుకుంటున్నామని, అనాడు కన్నీళ్లతో ఇంకిన భూములు ఈ రోజు జాలువారుతూ జమ్మి పుట్టేంత అభివృద్ధి అయ్యాయని అన్నారు. పోలీసు సురక్షా దినోత్సం చేసుకుంటున్నామని, గతంలో ఉద్యమం సమయంలో ప్రజలు పోలీసులు విరుద్ధ స్వభావంగా వున్నారని, తెలంగాణ సాధన తరువాత ప్రజలు పోలీసులు కలిసి తెలంగాణ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని, ఈ రోజు ఒక్కొక్క జిల్లాలో వంద పోలీసు వాహనాలు వచ్చాయని, అనేక సాంకేతికతలతో, నాగరిక పద్ధతిలో మన పోలీసు వ్యవస్థ పని చేస్తున్నదని, దేశంలో అనేక రాష్ట్రాలలో పరిష్కారం చేయలేని కేసులు తెలంగాణ పోలీసు సహకారంతో పరిష్కారం అవుతున్నాయని, ఇది అద్భుత విజయమని అన్నారు. చెరువులలో బ్రహ్మాండంగా నీళ్లు ఉన్నాయని, ఈరోజు ఏ చెరువు వద్ద ఆగినా, ఏ చిన్న చెరువు చూసినా 5 కిలోలకు పైగా చేపలు దొరుకుతున్నాయని అన్నారు. చేపల ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా అయ్యిందని అన్నారు. పరిశ్రమల దినోత్సవం నాడు మంత్రి కెటిఆర్ జిల్లాకు వచ్చారని, 51 పరిశ్రమలను ప్రారంభించారని, పరిశ్రమలకు వెంటనే అనుమతులిస్తున్నారని అన్నారు. సంక్షేమ దినోత్సవం రోజు ప్రజలు తమ పాత గాయాలను, అనుభవించిన కష్టాలను గుర్తు చేసుకొని బాధపడ్డారని, ఈరోజు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కెసిఆర్ కిట్స్, గర్భిణీ స్త్రీలకు ఆర్థిక సహాయం తదితర సంక్షేమ పథకాలను అందించిన కెసిఆర్ ను తలచుకొంటున్నారని అన్నారు. 46 లక్షల మందికి వివిధ రకాల పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని, ప్రభుత్వం ప్రతి సంవత్సరం 65 వేల నుండి 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నదని, కెసిఆర్ లక్షల కుటుంబాలలో ధైర్యం నింపారని, దివ్యాంగులకు మరో వెయ్యి రూపాయల పెన్షన్ పెంచి వారికి మనో ధైర్యం కల్పించారని అన్నారు. ఏ రంగం చూసినా మన రాష్ట్రమే ముందుందని, అవార్డులు ఇస్తే దేశంలో ప్రతి సంవత్సరం మన రాష్ట్రమే 80 శాతం దక్కించుకొంటుందని, దేశంలోని 2 లక్షల గ్రామ పంచాయితీలలో 20 గ్రామ పంచాయితీలకు అవార్డులు వస్తే అందులో 18 మనకే వస్తున్నాయని, ఈ సంవత్సరం పది అవార్డులలో 8 మన రాష్ట్రానికే వచ్చాయని, ఉత్తమ మున్సిపాలిటీలలో వరుసగా 40 స్థానాలలో మనమే ముందున్నామని అన్నారు. తెలంగాణ తెచ్చి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో దేశంలోనే తెలంగాణను ముందంజలో నిలిపి అన్నీ తెలిసిన నాయకుడు, ఈ రాష్ట్రానికి తండ్రి వంటి కెసిఆర్ అని అన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో గత తొమ్మిదేళ్లుగా ఎన్నో విజయాలు సాధించామని అన్నారు. జిల్లా కలెక్టరు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చక్కగా వివరించారని అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వం అంటే ఎక్కడ ఉంటదో అనుకునే వారని, కానీ ఇప్పుడు మీట నొక్కితే, ఒక మెసేజ్ పెడితే జిల్లా కలెక్టరుతో సహా జిల్లా అధికారులు వెంటనే స్పందిస్తున్నారని, ప్రజాప్రతినిధులు అధికారుల భాగస్వామ్యంతో అద్భుతంగా పనిచేస్తున్నారని అన్నారు. సంపద పెంచు పేద ప్రజలకు పంచు అనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన సుపరిపాలన ద్వారా సాధ్యమవుతున్నదని, బయటి రాష్ట్రాల సర్పంచులు ఇక్కడి పాలనను చూసి అద్భుతమంటున్నారని, దేశంలో అన్ని రంగాలలో మనం నెంబర్ వన్ గా వున్నామని, అలాగే ప్రపంచంలో కూడా నెంబర్ వన్ గా అయ్యేందుకు కృషి చేద్దామని అన్నారు. భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం సాధించుకున్నాక ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు వుండాలనేది ముఖ్యమంత్రి ఆలోచన అని, కలలో కూడా ఎవరూ ఊహించలేదు భువనగిరి జిల్లా అవుతుందని, కలెక్టరు, డిసిపి వస్తారని అనుకోలేదని, ఒకప్పుడు కలెక్టరు, ఎస్పిలను కలువాలంటే కష్టసాధ్యమయ్యేదని, ఈ రోజు వారిని కలువడం ప్రజలకు సులువు అయ్యిందని, ముఖ్యమంత్రి ఎన్నో సాహసోపేత నిర్ణయాలను తీసుకొని ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని, కొత్తగా ఏర్పడిన చిన్న గ్రామ పంచాయితీలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిశోర్ మాట్లాడుతూ, తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని, చిన్న రాష్ట్రాలు, జిల్లాల ఏర్పాటు వలన అభివృద్ధి జరుగుతుందన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలను కెసిఆర్ నెరవేర్చారని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడడానికి జిల్లా మంత్రి ముఖ్య కారణమని, వారి ప్రయత్నమే జిల్లాగా మారిందని అన్నారు. అన్ని శాఖల ఏర్పాటుతో పరిపాలన సౌలభ్యంతో సులభంగా ప్రజలకు చేరువయ్యిందని అన్నారు. ఈరోజు భువనగిరి పట్టణం అందంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో మొన్న ఊరూరా చెరువుల పండుగ ఘనంగా జరుపుకున్నామని తెలిపారు. గంధమళ్ల, బస్వాపూర్ రిజర్వాయర్లు పూర్తి అయితే ఇంకా అభివృద్ధి, వరి దిగుబడి అధికమవుతుందని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు పమేలా సత్పథి మాట్లాడుతూ గతంలో 334 గ్రామ పంచాయితీలు వుంటే కొత్తగా 87 గ్రామ పంచాయితీలు ఏర్పాటు అయ్యాయని, అందులో 37 తండాలు గ్రామ పంచాయితీలుగా మారాయని, తద్వారా పరిపాలనలో పారదర్శకత పెరిగిందని అన్నారు. మన కలెక్టరేటు కార్యాలయం చూపించడం గర్వంగా వుంటుందని, అధికారులు వృతి ధర్మంతో పాటు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని,అభివృద్ధిలోభాగస్వామ్యులవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మీసేవ ద్వారా సుపరిపాలన సేవలు అందించిన మీ సేవ నిర్వాహకులకు ఈ సందర్భంగా మంత్రి ప్రశంసా పత్రాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూ నాయక్, మున్సిపల్ చైర్మన్లు ఆంజనేయులు, వెన్ రాజు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ సిఇఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వివిధ సంఘాల ప్రతినిధులు, నూతన గ్రామ పంచాయితీల సర్పంచ్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆధిపత్య పోరు కోసం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ప్రభుత్వంది . హైదరాబాద్ లో ఉన్న భట్టి విక్రమార్క ఇంటికి కూడా నీళ్లు వచ్చాయనేది మర్చిపోవద్దు. భట్టికి మధిర నియోజకవర్గం తప్ప ఏదీ తెలియదు.రాజశేఖర్ రెడ్డి లాగా పంచ, దోతి కట్టినంత మాత్రాన ఆయన లాగా పెద్ద లీడర్ కాలేరు. సాగునీటికి,తాగునీరుకి ప్రాణాధారం అయిన అఊ ఖిఔఆఇ ప్రాజెక్టు పూర్తి కావడానికి నా శ్రమ ఎంత ఉందో ప్రజలకు తెలుసు. ప్రాజెక్టుల కోసం ఎంపీ పదవికి రాజీనామా చేసిన చరిత్ర నాది .భట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా,కోయిల్ సాగర్, ప్రాజెక్టు లను పూర్తి చేసి, పాలమూరు జిల్లాలో 8 లక్షల ఎకరాలకు ,పాత డిండి ప్రాజెక్టు కి కృష్ణ జలాలు అందించిన ఘనత మా ప్రభుత్వానిది .గత సంవత్సరం యాసంగి లో దాదాపు 3.38 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసాం. ఈనాటికి 6.76 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. ఇంకా 2 నుండి 3 వేల ఎకరాలలో డిండి ప్రాంతంలో వరి కొస్తున్నారు .ధాన్యం పండిచడంలో,కొనుగోలులో రికార్డ్ స్తానం నల్గొండ జిల్లాకు దక్కింది. ఉమ్మడి జిల్లాలో 3 మెడికల్ కాలేజీలు, హైవే లు సాధించుకున్నాం తొమ్మిదేళ్ల పాలనలో జిల్లాలో జరిగిన అభివృద్ధి మేము చేసిన ప్రగతికి నిదర్శనం.ఇరవై ఐదు ఏళ్లుగా నేను ఎప్పుడూ ప్రజల్లోనే ఉన్నా. బట్టి విక్రమార్క మాదిరిగా కాదు. అనవసరంగా ఆరోపణలు ,అర్థంపర్థం లేని కామెంట్లు చేయడం ప్రతిపక్ష నేతలు మానుకొంటే మంచిది కాంగ్రెస్ పార్టీలో సీఎం అభ్యర్థి ఎవరో వాళ్ళకే తెలియదు .నేను సీఎం అంటే నేను అని డజన్ల కొట్టుకుంటున్నారు. క్రమశిక్షణ లేకుండా నిన్న దేవరకొండ నియోజకవర్గంలో తన్నుకున్నారు.వీళ్ళ ప్రజలకు సేవ చేసేది. కాంగ్రెస్ ,బిజెపి పార్టీల నేతలు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారు. ప్రజలు కేసీఆర్ గారి నాయకత్వాన్నే కోరుకుంటున్నారు.హ్యాట్రిక్ విజయం సాధించడం తథ్యంజిల్లాను అభివృద్ధి చేసుకోవడమే మా ధ్యేయం . అధికార యావ మాత్రమే ప్రతిపక్ష నేతలది. అని అన్నారు.

# నిధుల కొరత.. ఖర్చుల మోత

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా ప్రతినిధులు, అధికారులు అవేదనను వ్యక్తం చేస్తున్నారు..... ఖర్చు చారాణా కోడికి భారాణా మసాల అన్న చందంగా మారిందని వాపోతున్నారు.... ఇప్పటికే 9 రోజుల పాటు సాగుతున్న దశాబ్ది వేడుకల్లో లక్షల రూపాయాలు ఖర్చు చేశామని, ముఖ్యంగా 5 మున్సిపాలిటీలలో నిర్వహించే వేడుకల ఖర్చులు తలకుమించిన భారంగా మారిందని పేరు చెప్పడానికి ఇష్టపడని అధికారులు తమ గోడు వెళ్లగక్కలేకపోతున్నారు..... జిల్లా కేంద్రంలో ఇటివల నిర్వహించిన చెరువుల పండుగ నిమిత్తం ఒక్కరోజు నిర్వహించిన ఉత్సవ వేడుకలకు రూ. 3లక్షల ఖర్చు వచ్చిందంటే...... ఇక ప్రతిరోజు నిర్వహించే వేడుకల పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థం అవుతుంది..... దశాబ్ది వేడుకలకు సంబంధించి సభ ఏర్పాట్లు, టెంటు, కుర్చీలు, లైటింగ్, త్రాగునీరు, ఫ్లెక్సీలు, డీజే బాక్స్లు, సభకు వచ్చిన వారికి భోజనాల ఖర్చుతో ఒక్క వేడుకకు సుమారు రూ. 2 లక్షలకు పైగా ఖర్చు వస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు...... జిల్లాలో ఇప్పటికే కొన్ని గ్రామాల సర్పంచ్లు వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నగదు సరిపోదని, ఇచ్చే నిధులు కూడా సకాలంలో రాదనే భయంతో అప్పులు చేసి వేడుకలు చేయలేమని అధికారులతో మోహం మీదనే చెబుతున్నారు..... మరికొంతమంది అధికార పార్టీకి చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు చేసేది ఏమిలేక ఉత్సవాలను నెట్టుకోస్తున్న పరిస్థితి......


# గ్రామాలకు ఆధ్యాత్మిక శోభ

(మొదటి పేజీ తరువాయి)

నిధులు కేటాయిస్తుందని వారు చెప్పారు. ఇటువంటి నిర్మాణాలతో గ్రామీణ ప్రజల్లో ఐక్యత భావం పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ వలపురెడ్డి,స్థానిక సర్పంచ్ జయమ్మ లచ్చిరెడ్డి, అర్వపల్లి నర్సింహ, సర్పంచ్ లు అంజిరెడ్డి,శేఖర్ రెడ్డి,చందు నాయక్, విజయేందర్ రెడ్డి,గొర్ల శ్రీను, నగేష్,రంగారెడ్డి,శ్రీనివాస్, పాల్గొన్నారు.

# పద్మశాలీలు, నేతన్నలను లక్ష రూపాయల స్కీమ్ నుండి తొలగించడం దుర్మార్గం. నూనె వెంకట్ స్వామి.

**చిట్యాల, జూన్10(మనం న్యూస్):** లక్ష రూపాయల ఆర్థిక సాయం నుండి పద్మశాలీలను మినహాయించడం సరైంది కాదని' ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి పేర్కొన్నారు. శనివారం చిట్యాలలోని భువనగిరి మెయిన్ రోడ్డుపై గల పార్టీ ఆఫీస్ లో జరిగిన 'పద్మశాలి – నేతన్న' ల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశం సమస్యలను సుదీర్ఘంగా చర్చించి క్రింది తీర్మానాలు చేశారు.1) పద్మశాలి – నేతన్నలను తక్షణం బీ.సీ. వృత్తిదార్లకు ఇవ్వనున్న 1 లక్ష రూపాయల పూర్తి సబ్సిడీ స్కీమ్ లో చేర్చాలి. 2) ఇండ్లు లేని వారందరికీ ఇండ్ల స్థలాలను ఇవ్వాలి. ఇంటి నిర్మాణానికి ప్రకటించిన 3 లక్షల రూ.లను 5 లక్షలకు పెంచాలని కోరారు. ఈ సమావేశానికి 'మిర్యాల వెంకటేశ్వర్లు నేత' అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో కర్నాటి హరికృష్ణ నేత, పున్న వెంకటేశ్వర్లు నేత, రచ్చ దామోదర్ నేత, మంతెన శ్రీహరి నేత, మిర్యాల అశోక్, గంజి రమేష్, వనం దశరథ నేత, గంజి యాదగిరి నేత, చేపూరి శ్రీనివాస్ నేత, మశం భరత్ కుమార్ నేత, గంజి కేశవులు నేత, పొట్టబత్తిని రఘు నేత, కొంపల్లి వీరేశం నేత, వల్లపుదాసు కృష్ణయ్య నేత, కొంగరి సాంబయ్య నేత, జెల్లా హరికృష్ణ నేత, పగుడాల సుదర్శన్ నేత, నామని నరసింహా నేత, ఓడల దానయ్య నేత తదితరులు పాల్గొన్నారు.



# కరెంట్ షాక్ తో తో పాడి గేదెల మృతి

**మిర్యాలగూడ టౌన్ జూన్ 10 (మనం న్యూస్):** కరెంటు షాక్ తో మూడు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన ఈ నెల 8వ తేదీన వేములపల్లి మండలం కామేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మిర్యాలగూడ మండలం తక్కెళ్ళ పాడు తండాకు చెందిన పానుగోతు శ్రీరాములు కు చెందిన మూడు పాడీ గేదెలు సమీప కామేపల్లి గ్రామంలోని పొలాలకు మేతకు వెళ్లగా రైతు చల్ల భట్ల పిచ్చి రెడ్డి పొలంలో ఏర్పాటు చేసిన 11 కేవీ విద్యుత్ వైర్లు తెగిపడి మూడు గేదెలు విద్యుత్ ఘాతంతో చనిపోయాయి.సుమారు 2.10 లక్షల విలువైన పాడు గేదెలు మృతి చెందడంతో జీవన ఉపాధి కోల్పోయామని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం తగిన విధంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

# ప్రజావాణి రద్దు

**భువనగిరి, జూన్ 10 (మనం న్యూస్):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని 12 జూన్ 2023 సోమవారం నాడు రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీ నుండి 22 వ తేదీ వరకు 21 రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లలో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉండడం వలన 12 జూన్ 2023 న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న నరేంద్రమోదీ

- ప్రజా సంక్షేమాలలో ప్రపంచానికే భారతదేశం ఆదర్శం
- దేశ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు
- వ్యాక్సిన్ దేశ ప్రజలతోపాటు ఇతర దేశాలకు అందజేసిన ఘనత మోడీదే
- కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే



**నల్లగొండ – జూన్ 10 ( మనం ప్రతినిధి )** భారతదేశాన్ని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజలకు సేవ చేయడంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే అన్నారు. మహా జన్ సంపర్క్ నల్లగొండ పార్లమెంట్ ప్రవాస్ యోజన లో భాగంగా శనివారం ఆయన నల్గొండలో పర్యటించారు. పట్టణంలో ని మనోరమ హోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. మోడీ పిలుపులో భాగంగా దేశంలో 45 కోట్ల మంది తెలంగాణలో కోటి మంది జన్ దన్ ఖాతాలు తెరిచారన్నారు. అవినీతి రహితంగా పాలన అందిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ తొమ్మిదేళ్లలో ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ దేశ ప్రజలందరికీ ఉచితంగా అందించడంతో పాటు ఇతర దేశాలకు సైతం నామినల్ చార్జీలతో వాక్సిన్ అందజేసిన ఘనత భారతదేశానిదే అన్నారు.తొమ్మిదేళ్ల కాలంలో 3.5 కోట్ల మందికి ఇళ్ళను నిర్మించడంతోపాటు మహిళల గౌరవాన్ని కాపాడే విధంగా 11.72 కోట్ల కుటుంబాలకు టాయిలెట్లను నిర్మించడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా దేశంలో 1200 కోట్ల ఇళ్లకు నల్లాల ద్వారా తాగునీటి అందిస్తున్నామన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో 80 కోట్ల మంది కుటుంబాలకు ఉచితంగా రేషన్ అందజేయడం జరిగిందని ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల వరకు ఉచితంగా మెడికల్ సేవలు అందించడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా అతిపెద్ద హెల్త్ కేర్ ప్రోగ్రామును ప్రధాని మోడీ నాయకత్వంలో అందజేయడం జరిగిందన్నారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో 9.6 కోట్ల కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం చేయడం తో పాటు రూపాయికి సానిటరీ ఫ్యాడ్స్ అందుబాటులోకి తెచ్చామన్నారు. జన్ ఔషధీ ద్వారా 9300 కు పైగా కేంద్రాల ద్వారా జనరిక్ మందులను తక్కువ ధరలకే ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు వ్యవసాయం భారంగా మారకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది విత్తనాలు ఎరువుల కోసం ప్రతి రైతుకు ప్రధాని సమాన్ నిధి ద్వారా 6000 నేరుగా అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా హయ్యర్ ఎడ్యుకేషన్లో 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోట రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందన్నారు. 2014 తర్వాత ఈ తొమ్మిదేళ్ల కాలంలో దేశంలో నూతనంగా 74 ఎయిర్పోర్ట్లు, 287 నేషనల్ హైవేలు నిర్మించడం జరిగిందన్నారు. హైవేల ద్వారా నూతనంగా 53,868 కిలోమీటర్లు రోడ్లను ఏర్పాటు చేశామని తెలంగాణలో నకిరేకల్ – మాచర్ల, కోదాడ–జడ్చర్ల రెండు జాతీయ రహదారులు ఈ హయాంలోనే రావడం జరిగిందన్నారు. మోడీ పాలనలో 111 వాటర్ వేస్, 20 వందే భారత్ ట్రైన్లు, 15 నగరాల్లో మెట్రో ట్రైన్లు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. గతంలో ఏడు కళాశాలలున్న ఎయిమ్స్ లను ఈ తొమ్మిదేళ్ల కాలంలో అదనంగా మరో 15 కేటాయించామని, 700 కొత్త మెడికల్ కళాశాలలో అందులో 69,663 సీట్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఏడూ కొత్త ఐఐటీలు మరో 7 కొత్త ఐఐఎంలు 390 నూతన యూనివర్సిటీలను విద్యార్థుల కోసం అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి లిక్విడ్ నానో యూరియా ప్లాంట్ ను కూడా దేశంలో నెలకొల్పడం జరిగిందన్నారు. గుజరాత్ లోని నర్మదా వద్ద ప్రపంచంలోనే అతి ఎత్తైన వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారి త్యాగాలను స్మరించుకోవడం జరుగుతుందన్నారు.ఆత్మ నిర్భర్ ద్వారా ప్రజలు వ్యాపారస్తులు కు అనుకూలంగా మార్చడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలందరికీ వివరించి ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు ధర్మారావు, బంగారు శృతి, జిల్లా ఇన్చార్జి ప్రదీప్ రావు, జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర జిల్లా నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్ రెడ్డి, బండారు ప్రసాద్, నూకల నరసింహారెడ్డి, భాగ్యరెడ్డి, నర్సింగారెడ్డి, నిమ్మల రాజశేఖర్ రెడ్డి, పోతెపాక సాంబయ్య, కంకణాల నాగిరెడ్డి, నూకల వెంకట్ నారాయణ రెడ్డి, మొరిసెట్టి నాగేశ్వరరావు, బొజ్జ నాగరాజు, దాసరి సాయి, కంకణాల నివేదిత శ్రీధర్ రెడ్డి, డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, పోతపాక లింగస్వామి, పాలకురి రవి గౌడ్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్..!

- సేవలను ప్రజలకు చేరువ చేయడమే అధికార పార్టీ లక్ష్యం..! – మళ్లీ అధికార పార్టీనే గెలిపించాలి..!
– శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి..!




**మిర్యాలగూడ టౌన్ జూన్ 10 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాల,మండలాలు,గ్రామ పంచాయతీల ఏర్పాటుతో అన్ని వర్గాల ప్రజలకు పరిపాలన సేవలను చేరువచేసి గణనీయమైన అభివృద్ధి సాధించిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.శనివారం మిర్యాలగూడ నియోజక వర్గములోని అడవిదేవులపల్లి మండల కేంద్రంలో పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుతో కలిసి ఆయన మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు జిల్లాలు,ఆరు మండలాలు,ఆరు మున్సిపాలిటీలను,349 గ్రామా పంచాయతీలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేసింద్రు.అభివృద్ధి పనుల కొనసాగింపుకు మళ్లీ అధికార పార్టీకే పట్టం కట్టాలన్నారు.ప్రతిపక్ష లీడర్ల మాయ మాటలు విని మోసపోతే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుందన్నారు.పరిపాలన సంక్షేమ పథకాల అమలు,అభివృద్ధి పనులతో తెలంగాణ రాష్ట్రం ముందు వరసలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎంపీపీ బాలాజి నాయక్,జెడ్పీటీసీ సేవ్యా నాయక్,కొత్త మరెడ్డి, ఎంపీపీ కూరాకుల మంగమ్మ,ఎంపీడీవో షరీఫ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సుపరిపాలన దినోత్సవం



**హాలియా, జూన్ 10(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం పురపాలక సంఘం హాలియా ఆధ్వర్యంలో సుపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారు మాట్లాడుతూ . పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు కావడం వలన ప్రజలకు పరిపాలన సౌలభ్యం జరిగినది . హాలియా మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీ పరిధిలో సుమారు 50 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీ అభివృద్ధి పనులు చేయడం జరుగుతుంది .అని గౌరవ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారు ప్రసంగించినారు. ప్రసంగించిన తర్వాత గౌరవ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, గౌరవ సభ్యులకు, కో ఆప్షన్ సభ్యులకు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మాజి ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి గారు,పుర ప్రముకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల ర్యాలీ



**చింతలపాలెం, జూన్ 10( మనం న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుపరిపాలన దినోత్సవ సందర్భంగా మండల1 ప్రజా పరిషత్ కార్యాలయం చింతలపాలెం నందు అధికారులు , ప్రజా ప్రతనిధులు ర్యాలీ నిర్వహించి తదనంతరం కార్యాలయం నందు సమావేశము ఏర్పాటు చేసుకొని సమావేశములో సుపరిపాలన దినోత్సవ విశేషాలను చర్చించుకొవటం జరిగింది. ఇట్టి కార్యక్రమములో అద్యక్షులు కె . వెంకట రెడ్డి , ఉపాద్యక్షులు శ్రీ. పి. శ్రీనివాస రావు, ఎంపీడీవో జె. శ్రీనివాస రెడ్డి , తహశీల్దార్ శ్రీ. వాజిద్ అలీ , క్శ్రీ. యన్. శ్రీనివాస రావు , ఎంపీటీసీలు లు, సర్పంచ్ లు , పంచాయతీ కార్యదర్శు లు , ఆశా కార్యకర్తలు , ఊకలు , అంగన్ వాడి టీచర్లు , సెర్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

## తలసాని శ్రీనివాస్ యాదవ్ దిష్టి బొమ్మ దహనం



**నకిరేకల్, జూన్ 10,(మనం న్యూస్):**

నకిరేకల్ మండలంలోని గౌర్రెల పంపిణీ లో బాగంగా నల్లగొండ కి విచ్చేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి ఆధ్వర్యం లో తలసాని శ్రీనివాస్ యాదవ్ దిష్టి బొమ్మ దహనం చేసి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ మెంబర్ గునగంటి రాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు,యూత్ కాంగ్రెస్ నాయకులు ముద్దం విజయ్,జ్యోతి బసు,సమ్మెట నాగరాజు,సతీష్,రవి,లోకేష్,చందు,ప్రమోద్,సైదులు,శివ, నాగరాజు,బాబురావు, ఆనంద్,సురేష్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్ము దుర్వినియోగం

:ప్రజాధనాన్ని దుబారా చేయడం ఓట్ల కోసం వేసే గాలమే
:ఉత్సవాల పేరుతో దుబారా ఖర్చును వెంటనే ఆపాలి
ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్ పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**కోదాడ,జూన్ 10మనం న్యూస్:** ప్రజాధనం అత్యంత నిరుపేదల సంక్షేమానికి ఉపయోగించాలి తప్ప దశాబ్ది ఉత్సవాల పేరుతో జల్సాలకు,విందులు,వినోదాలకు ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేయడం సరైనది కాదని ఎవ్మార్పీఎస్, ఎమ్మెస్ పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు.శనివారం కోదాడ పట్టణంలోని స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉత్సవాల పేరుతో చేస్తున్న ఖర్చును అనాథ పిల్లల సంక్షేమానికి వెచ్చించాలన్నారు.దుబారా ఖర్చులు ఆపేసి వికలాంగులు,వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలుకు ఇచ్చే సామాజిక పెన్షన్లు అన్నింటిని 6 వేలకు పెంచాలన్నారు.ఎన్నికలకు ముందు ప్రజాధనాన్ని ఉత్సవాల పేరుతో దుబారా చేయడం ఓట్ల కోసం వేసే గాలమేనాని అన్నారు.రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రులుగా ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పి తొమ్మిది ఏండ్లు అవుతుం దన్నారు. నేడు అనాధాశ్రమాల్లో దాతలు సహకరించిన రోజు తింటూ లేని రోజు పస్తులు ఉంటూ అనాధలు దుర్భర జీవితాన్ని గడుపు తున్నారని తెలిపారు .రెండున్నర లక్షల కోట్ల బడ్జెట్లో కెసిఆర్, కేటీఆర్, మంత్రి మండలి అనాధలకు ఇచ్చిన హామీలు అడ్రస్ లేకుండా పోయాయని అన్నారు.హామీలు అమలు చేయనందుకు నిరసనగాజూన్ 23న అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎంఎస్పి కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ ఏపూరి రాజు మాదిగ,ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము,ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ,వీహెచ్ పి యస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు,బొడ్డు కుటుంబరావు,పులి నాగేశ్వరరావు,కొలిక పంగు ఉపేందర్,పందింటి నవీన్,చేకూరి రమేష్,పాతకోట్ల ప్రకాష్,పులి వెంకటేశ్వర్లు,ఏపూరి పర్వతాలు, అన్నేపంగు బచ్చయ్య,మాదాసు బాబు,పచ్చిగొల్ల శ్రీకాంత్,కొత్తపల్లి అంజయ్య,లంజపల్లి శ్రీను,మీసాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కోదాడ, జూన్ 10 (మనం న్యూస్):** భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ కన్వంత రెడ్డి శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు నివాసంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి కేకు కట్ చేసి నియోజకవర్గ ముఖ్య నాయకులకు కేకు తినిపించారు.అనంతరం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో కలిసి ఎర్రవరం బాల ఉగ్ర లక్ష్మి నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో మంత్రి జగదీశ్వర్ రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి నా సహకారం అందిస్తానని ఈ ప్రాంతాభివృద్ధికి నా భాగస్వామ్యం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.రాబోయే రోజులలో కోదాడ నియోజకవర్గంలో రాజకీయ మార్పులు అన్యోన్యంగా మారుతాయని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ నన్ను ఆదరించి నాకు ఇంతవరకు సానుభూతి చూపెడుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు,పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు,డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు,అనంతగిరి జెడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి,చిలుకూరు జడ్పిటిసి బోలిశెట్టి శిరీష నాగేంద్రబాబు,చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య,నడిగూడెం జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు,మున్సిపల్ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మినారాయణ,కోదాడ మున్సిపల్ కౌన్సిలర్స్ గుండపనేని పద్మ నాగేశ్వరావు,సుశీల రాజు,పెండేం వెంకటేశ్వర్లు,బేతవోలు సర్పంచి వట్టికూటి చంద్రకళ నాగయ్య,కోదాడ మండలం మాజీ జడ్పిటిసి గరినే కోటేశ్వరరావు,చిలుకూరు మండలం మాజీ ఎంపీపీ టి రామయ్య,బిఆర్ఎస్ పార్టీ కోదాడ మండల మాజీ అధ్యక్షులు భాషబోయిన భాస్కర్ రావు,దండ వీరభద్రం,నడిగూడెం మండల వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు,నారాయణపురం,చిలుకూరు మాజీ జెడ్పిటిసి పుల్లూరు అచ్చయ్య,పిఎసిఎస్ మాజీ చైర్మన్ రామిరెడ్డి,సుదర్శన్ రెడ్డి,చిమిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ శ్రీకాంత్,సుధాకర్ రెడ్డి,రావి రవి,మండవ సైదులు,ఎంపీటీసీలు వట్టికూటి ధన మూర్తి,సైదా బాబు,ఎంపీటీసీ మద్ది పద్మ వెంకట రెడ్డి,ఒక్కవంతుల విజయ్ కుమార్,గొండ్రియాల మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు,కర్మాయలగూడెంగూడెం సర్పంచ్ నూకల యుగంధర్ రెడ్డి,కాసాని వెంకన్న,పాండవుల కృష్ణ,షేక్ హసన్ అలీ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా గంగిడి మనోహర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**చండూర్, జూన్ 10 ( మనం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రజా సంగ్రామ యాత్ర ప్రముఖ్ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా చండూరు మున్సిపల్ కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం పండ్లు పంపిణీ చేశారు. పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా కార్యకర్తల కోసం పనిచేసే నిబద్ధత కలిగిన నాయకుడు మనోహర్ రెడ్డి గారని, పార్టీ సూచన మేరకు తన అసెంబ్లీ స్థానాన్ని సైతం త్యాగం చేసిన నిస్వార్థ నాయకుడని కొనియాడారు. అలాంటి నాయకుని ఆధ్వర్యంలో సంగ్రామ యాత్ర విజయవంతంగా కొనసాగుతోందని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు వెంకట్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కాసాల జనార్దన్ రెడ్డి, యువమోర్చ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు నకిరెకంటి లింగస్వామి, ముదిగొండ ఆంజనేయులు, తడకమళ్ళ శ్రీధర్, పందుల సత్యం గౌడ్, యువమోర్చ అధ్యక్షులు సోమ శంకర్, మాదగోని స్వామి, సోషల్ మీడియా కో కన్వీనర్ కారింగు సాయి, గంజి విజయ్, రాపోలు జగదీష్, వీరేశం, శంకర్, ఇరిగి చరణ్ పాల్గొన్నారు.

## సీఎల్పీ నేత భట్టివిక్రమార్కను కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూరె లక్ష్మణ్



**చింతపల్లి జూన్ 10(మనం న్యూస్):** సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూరె లక్ష్మణ్, మండల పార్టీ కార్యనిర్వహణా ధ్యక్షుడు గుండ్లపల్లి నర్సిరెడ్డి దేవరకొండలో మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. ఈ మేరకు లక్ష్మణ్ మాట్లాడుతూ.........సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు ప్రజలందరూ కృషి చేయాలన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అధినేత్రి సోనియాగాంధీ చేసిన కృషి ఆమోఘమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగావైఫల్యం చెందాయని ఎద్దేవా చేశారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి: ఎస్సై సతీష్ రెడ్డి



**చింతపల్లి జూన్ 10(మనం న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని చింతపల్లి ఎస్సై డి.సతీష్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం హోమంతాలపల్లి గ్రామానికి చెందిన ఆరేకంటి తేజ (తండి) చంద్ర కుమార్ ఈ నెల 4తేదిన చరవాణీ పోగుట్టుకోవడం జరిగింది. ఈ మేరకు చింతపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. (సీఈఐఆర్) సెంట్రల్ ఇక్వియూమెంట్ ఐడెంటీ రిజిస్టార్) చేసి ఫోన్ ఎక్కడ ఉందో క్షేత్రస్థాయిలో ఎస్సై సతీష్ రెడ్డిదర్యాప్తు చేపట్టిరు. చరవాణీ ఆచూకి లభ్యమైంది. ఎస్సై తేజకు సమాచారం అందించారు. శనివారం తిరిగి తేజకుఫోన్ అందించి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ........ గ్రామాల్లో ఎవ్వరైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వ్యాపారాలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటుమన్నారు.

## ఇదంబావిలో ఈత కోసం దూకీ అనంతలోకాలకు..



**చింతపల్లి జూన్ 10(మనం న్యూస్):** సరదగా ఈత కోసం బావిలో దూకీ యువకుడు మృతి చెందిన సంఘటనమండలంలో చోటు చేసుకొంది. చింతపల్లి ఎస్సై సతీష్‌రెడ్డి తెలిపిన కథనం ప్రకారం......నల్గొండ జిల్లా డిండి మండలం బొగ్గులదోన గ్రామానికి చెందిన వేముల రాజు(18) వడ్డేర వృత్తి కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రాజుఇంటి నుంచి వారం రోజుల క్రితం మేనమామయైన కొమిర తిరుపతయ్య ఇంటీకి వచ్చాడు. రాజు చింతపల్లి మండల గ్రామశివారుల్లో వర్కాల రోడ్డు సమీపంలోని ఇదంబావిలోకీ ఈత కోట్టడం వచ్చారు. శనివారం రాజు బావిలోఈత కోసం దూకాడు. ప్రమాదశాత్తు రాజు నీటిలోమునిగిపోయారు. స్థానికులు గమనించి రాజును బయటకు తీశారు. శ్వాస రాకపోవడం వల్ల రాజు మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి తండ్రి వేముల వెంకటయ్య ఇచ్చినఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# హుజూర్‌నగర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

– మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి



**హుజూర్‌నగర్,జూన్10,మనంన్యూస్‌:** హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పించి పట్టణాన్ని సుందరీకరిస్తామని మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వెనుక బజార్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు పెట్టారు.ఈ పోటీల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ముగ్గులను వేశారు. విజతలైన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి మాట్లాడుతూ.... పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు మినీట్యాంక్‌బండ్, మోడల్ లైబ్రరీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో వేగవంతంగా జరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకూబ్ పాషా, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, కొమ్ము శ్రీను, బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణి




**తిరుమలగిరి, జూన్10(మనం న్యూస్):** బడుగు బలహీన వర్గాల నాయకుడు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే చౌరస్తాలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం మజ్జిగ పంపిణి చేశారు. ఈసందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన కాస్మోటిక్ చార్జీలు, ఫీజు రియంబెర్స్‌మెంట్ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి కుల, చేతివృత్తులకు ఆర్థికంగా చేయూతనివ్వలంటూ రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బీసీల చైతన్య యాత్రలు,సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రజలలో చైతన్యాన్ని నింపుతూ అధికారమే లక్ష్యంగా తన జీవితాన్ని త్యాగం చేస్తూ బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం ప్రజల కోసం పరితపిస్తున్న నాయకుడు జాజుల శ్రీనన్న అన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, ఎల్సోజు చంటిచారి, కొత్తగట్టు మల్లయ్య, పత్తేపురం యాద గిరి, అంబాటి మహేష్, కాసాని శ్యామ్, ఉపేందర్, బ్రహ్మం, లింగయ్య, యాదగిరి, గణేష్ పాల్గొన్నారు.

# లోక్ ఆదాలత్‌ల ద్వారా సత్వర న్యాయం



**హుజూర్‌నగర్,జూన్10, మనంన్యూస్‌:** లోక్ ఆదాలత్‌లో రాజీ పడడం ద్వారా సత్వర న్యాయాన్ని పొందవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ తెలిపారు. శనివారం కోర్టులో జరిగిన జాతీయ మెగా లోక్ ఆదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి సీనియర్ సివిల్‌జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్‌జడ్జి మారుతిప్రసాద్‌లు మాట్లాడుతూ... దశాబ్దాల కాలం పాటు కోర్టు చుట్టూ తిరిగిన లభించని ఉపశమనం లోక్ ఆదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడం మూలంగా కొన్ని నిమిషాల వ్యవధిలోనే 100శాతం ఉపశమనం పొందవచ్చునన్నారు. లోక్ ఆదాలత్‌లో జారీ కాబడిన అవార్డు అంతిమమైనదని దానిపై అప్పిల్‌కు వెళ్ళే అవకాశం లేదన్నారు. దావా కోర్టులో దాఖలు చేసే సమయంలో కక్షిదారులు కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజును లోక్ ఆదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా తిరిగి పొందవచ్చునన్నారు. రాజీమార్గమే రాజమార్గమని లోక్‌ఆదాలత్ ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చునన్నారు. క్షణికావేశానికి లోనై నేరాలకు పాల్పడి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థిక, మానసిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కక్షిదారులు క్షణికావేశాన్ని ఆదుపులో ఉంచుకోవాలని, ప్రతి చిన్న విషయానికి కోర్టులను అశ్రయించడం ద్వారా కోర్టులపై పెండింగ్ కేసుల పెనుభారం మోపినట్లు ఉందన్నారు. చిన్నచిన్న విషయాలను గ్రామస్థాయిలో పెద్దమనుషుల మధ్య వర్థిత్వం ద్వారా రాజీ చేసుకోవాలని సూచించారు. ఈ లోక్ ఆదాలత్‌లో క్రిమినల్ కేసులు 70, సివిల్ కేసులు 03 కక్షిదారులు రాజీపడగా కేసులను కొట్టి వేశారు. మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులు 350ద్వారా, రూ.7 లక్షల రూపాయల జరిమానాల రూపంలో కక్షిదారులు కోర్టుకు చెల్లించారు. ఇతరతర పెట్టి కేసులు 309 రూ. 13లక్షలు జరిమానాల రూపంలో కక్షిదారులు కోర్టుకు చెల్లించారు. 4బ్యాంక్ కేసులలో రూ. 1,70,000లు కక్షిదారుడు బ్యాంక్ చెల్లించే విధంగా అంగీకరించారు. కాగా హుజూర్‌నగర్ స్టేట్ బ్యాంక్ వారు లోక్ ఆదాలత్‌కు వచ్చిన కక్షిదారులకు మధ్యాహ్న భోజన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌ఆదాలత్ సభ్యులు కాల్వ శ్రీనివాస్‌రావు, కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జున, షేక్. సైదాహుస్సేన్, సీఐ రామలింగారెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు పరిధిలోని 7 పోలీసుస్టేషనల ఎస్ఐలు, న్యాయశాఖ, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూన్14న వైద్య,ఆరోగ్య దినోత్సవం విజయవంతం చేయాలి

– డిప్యూటీ డిఎంహెచ్‌వో డా. నిరంజన్



**హుజూర్‌నగర్, జూన్10,మనంన్యూస్‌:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్14న వైద్య, ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో డా. నిరంజన్ కోరారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా అందిస్తున్న సేవలు, విశిష్ట సేవలందించిన వైద్యులకు, సిబ్బందికి పురస్కారం, పీహెచ్‌సీ కేంద్రంలో సాధించిన ప్రగతి తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. 14న జరిగే వైద్య, ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో వైద్యసిబ్బంది ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములు అయిలే చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొగ్రాం అధికారి డా. సాహితి, ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ డా. కరణ్‌కుమార్, మండల వైద్యాధికారులు డా. సన, డా. సుధాకర్‌నాయక్, డా. నాగిణి, డా. వేణుగోపాల్, డా. నరేష్, డా. జగదీశ్వర్, వైద్యసిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు



**గరిడేపల్లి,జూన్10,మనంన్యూస్‌:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కట్టవారిగూడెంలో గ్రామంలో నూతనంగా ఏర్పాటు అయిన గ్రామపంచాయితీ పరిధిలో సుపరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపసర్పంచ్ గందె ఉపేందర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, ప్రగతి, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహణ కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మన్సూర్‌అలీ, కో ఆప్షన్ సభ్యులు పఠాన్ ఖాదర్, రాయిరాళ్ళ జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు గందె వినోద, చంద్రశేఖర్, మీసాల సైదులు, వీరబాబు, లక్ష్మయ్య, ఆశకార్యకర్తలు మీసాల అరుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు



**జాజిరెడ్డిగూడెం, జూన్10(మనం న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నూతన గ్రామ పంచాయతీలలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో ఉపేందర్‌రావు, సర్పంచ్‌లు సునిత, పీరమ్మ, కార్యదర్శులు మాగి నాగయ్య, అన్ని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా శేపూరి రవీందర్ జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న బూర నర్సయ్య గౌడ్



**చిట్యాల, జూన్ 10(మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.చిట్యాల లోని శ్రీ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బిజేపి రాష్ట్ర నాయకుడు 1వ వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ జన్మదిన వేడుకలలో ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ . రవీందర్ జన్మదిన సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు బిజెపి నాయకులు కార్యకర్తలు ఉద్దేశించి భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని అదేవిధంగా నకిరేకల్ నియోజకవర్గంలో శేపూరి రవీందర్ లాంటి నాయకుడిని మీరందరూ మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించి మన ప్రధాని నరేంద్ర మోడీ ని బలపరుస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ నకిరేకల్ నియోజకవర్గం లో ఏ ఇంట్లో ఏ ఆపద వచ్చినా అన్నా అంటే నేనున్నానని ఒక భరోసానిచ్చేటువంటి ప్రజా నాయకుడు రవీందర్ ని, గత 20 సంవత్సరాలుగా తన రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలు సాధించి ప్రజలకు సేవలు అందించి ప్రజా ఆశీర్వాదం పొందినారన్నారు. అదేవిధంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు చేపూరి రవీందర్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున వచ్చినటువంటి మహిళా సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇక ముందు ముందు కూడా మా మహిళా సోదరీమణులు ఎంత పెద్ద ఎత్తున నాకు మద్దతునిచ్చి రానున్న ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకై అహర్నిశలు శ్రమిస్తానని ఈ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు సినీనటి కవిత, నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, బిజెపి నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు, చిట్యాల మండల అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, నకిరేకల్ రూరల్ మున్సిపాలిటీ అధ్యక్షులు యానాల శ్రీనివాస్ రెడ్డి, పల్సా శ్రీను గౌడ్, నార్కట్పల్లి మండల అధ్యక్షులు కొరివి శంకర్, కేతపల్లి మండల అధ్యక్షులు రాచకొండ గోపి, ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, ఎస్సీ సెల్ కోరబోయిన లింగస్వామి, సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్, గుండాల నరేష్ గౌడ్, పాపాని వనజ వాసుదేవ్, బొడిగ లక్ష్మయ్య, పీక వెంకన్న ఇమ్మడి విజయ్, చిట్యాల మండల మహిళా అధ్యక్షురాలు నర్రా మాధవి గోపాల్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు సలీం, ఓ బి సి మోర్చ అధ్యక్షులు నాగాచారి, కొండే నరేష్, అంతటి వెంకటేష్, పాకాల దినేష్, ఉయ్యాల లింగ స్వామి, రాము, రూపాని నరసింహ, వరికుప్పల నరసింహ, భత్తుల వెంకన్న, గుడిపాటి సందీప్ ,సిద్ధగాని అశోక్, వెంకన్న ,భత్తుల పాల్గొన్నారు.

# చేతివృత్తుల వారు లక్ష ఆర్థిక సాయానికి దరఖాస్తులు చేసుకోండి: ఎంపీడీవో

**వలిగొండ, జూన్ 10 (మనం న్యూస్):** మండలంలోని అన్ని గ్రామాల బిసి కులస్తులకు ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం పొందడానికి ఈనెల 20 తారీకు లోపు దరఖాస్తులు చేసుకోవాలని మండల పరిషత్ అధికారి లెక్కల గీతారెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు 18 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలలోపు కలిగి ఉండాలని వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాలలో ఒక లక్ష 50 వేలు. పట్టణ ప్రాంతాలలో 2 లక్షలు కలిగిన వారు అర్హులని ఈ ఆర్థిక సాయం కుటుంబంలో ఒకరికి మాత్రమే ఇవ్వబడుతుందని అన్నారు దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలు. కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాస్ ఫోర్ట్ సైజ్ ఫోటో కాపీలను జతపరచాలని సూచించ ారు. అదేవిధంగా మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసి సంబంధిత కాపీలను ఈనెల 20వ తారీకు సాయంత్రం లోపు మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని అన్నారు.



# ఆర్థిక సాయం అందజేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ, జూన్ 10 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో గురువారం కురిసిన భారీ ఈదురుగాలులకు వర్షానికి మండల కేంద్రానికి చెందిన ఉండాడి యాదమ్మ ఇల్లు పూర్తిగా ధ్వంసం కావడంతో శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించి యాదమ్మ కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్, వైస్ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నరసింహ, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, నాతాళ్లగూడెం సర్పంచ్ ఉల్లిపే మల్లేశం, వార్డు మెంబర్ ఎండి ఖుర్షీద్, మైసొల్ల ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ శివయ్య మృతికి నివాళి

**జాజిరెడ్డిగూడెం, జూన్10(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ శిగ శివయ్య ఆనారోగ్యంతో మృతి చెందాడు. వారి పార్థివ దేహానికి సీపీఎం సూర్యాపేట జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పూలమా లలు వేసి నివాళులిర్పించారు. ఈకార్యక్ర మంలో సీపీఎం సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మినారాయణ, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, వజ్జె వినయ్, శిగ వెంకన్న, అబ్బులు, సైదయ్య, వీరయ్య, శేఖర్, విజయ్, శ్రీను, రవి, శ్రీకాంత్, రవికుమార్, యాదగిరి పాల్గొన్నారు.



## నందికొండ మున్సిపాలిటీలో సుపరి పాలన దినోత్సవం



**నాగార్జునసాగర్, జూన్ 10 (మనం న్యూస్) :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సుపరిపాలన కార్యక్రమానికి నందికొండ చైర్ పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి నందికొన మున్సిపాలిటీలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు పనులపై చర్చ జరిపిన అనంతరం నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ రెడ్డి కౌన్సిలర్లకు శాలువా కప్పి సన్మానం చేశారు. ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బిన్ని, ఐదో వార్డ్ కౌన్సిలర్ రమేష్ 9వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ, మోహన్ నాయక్ ,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత... సర్పంచ్ మంగ యాదయ్య



**మాడుగులపల్లి జూన్ 10 ( మనం న్యూస్ ) :** మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన వేముల అబ్బాయి మరణించడంతో వెంటనే గ్రామ సర్పంచ్ మంగ యాదయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి దహన ఖర్చుల నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సోమరాజు, నాగరాజు, రమేష్ యాదగిరి, వీరన్న, దాసు, సతీష్ , శ్రీను, తదితరులు ఉన్నారు.

## లోక్అదాలత్ నిర్వహణ




**నల్గొండ, జూన్ 10(మనం న్యూస్) :** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు శనివారం జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సేవ సదన్ లో నల్గొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు సంస్థ అధ్యక్షులు శ్రీ ఎం. నాగరాజు గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గల అన్ని కోర్టుల ప్రాంగణములలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు, రాజీకి అర్హమైన కేసులను కక్షిదారులు పరిష్కరించుకొని, తమయొక్క విలువైన సమయాన్ని, డబ్బును ఆదాచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. దీప్తి గారు , రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ బి. తిరుపతి, మేజిస్ట్రేట్స్ శ్రీమతి కే.శిరీష గారు , శ్రీమతి కె.శ్రీవాణి గారు, కుమారి కె.సౌందర్య గారు న్యాయవాద సంఘం అధ్యక్షులు నేతి. రఘుపతి గారు , న్యాయ సేవాధికార సంస్థ నామినేటెడ్ సభ్యులు, ఇతర న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో, నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 22 సివిల్ కేసులు, 11142 క్రిమినల్ కేసులు, బ్యాంక్ రికవరికి మరియు ట్రాన్స్కో విద్యుత్శాఖ సంబంధించిన 6150 ప్రిలిటిగేషన్ కేసులను, 119 మోటారు వాహన ప్రమాద బీమా కేసులను పరిష్కరించారు. మొత్తం 17,433 కేసులు పరిష్కారమయినాయి. బీమా కంపనీలు రూ 4,36,66,500 బాధితులకు నష్టపరిహారంగా అందచేశారు.

# గ్రూప్ 01 పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలిః కలెక్టర్

**సూర్యాపేట జూన్ 10 మనం ప్రతినిధిః**

నేడు జరిగే గ్రూప్ 01 పరీక్షలు పక డ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యలయంలో టిఎస్‌పిఎస్సీ గ్రూప్ 01 పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10:30 నుండి 01:00 వరకు నిర్వహించనున్న పరీక్ష ప్రశాంతమైన వాతవరణంలో సజావుగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రత్యేక సౌకార్యలను కల్పించి, పరీక్ష కేంద్రం నుండి పేపర్లను స్ట్రాంగ్‌రూంకు పరీక్ష మెటీరియల్‌ను తరలించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పేట జిల్లాలో 32 కేంద్రాలలో అభ్యర్థులు 9173 మంది పరీక్ష రాయనున్నారని, వారికి ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మౌళిక వసతులు కల్పించాలని, విద్యుత్, టాయిలెట్స్, త్రాగునీరు, అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోను 10:15 తర్వాత అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతి ఇవ్వవద్దని పేర్కొన్నారు. సెంటర్‌లోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని, మెడికల్ క్యాంపును పరీక్ష కేంద్రాల వద్ద నిర్వహించాలని, అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు, ఏదైన ఒరిజినల్ గుర్తింపు



కార్డును, పాన్‌కార్డు మినహ వెంట తీసుకురావాలని, పరీక్షకు ముందు ఒఎమ్మార్ హాల్ టికెట్ నెంబర్ బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజేయాలని, టిఎస్‌పిఎస్సీ నియమనిబంధనల ప్రకారం పరీక్ష నిర్వహించాలని, ఎగ్జాఌమ్ ముగిసేంత వరకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రశ్న పత్రాలు ఎటువంటి పరిస్థితుల్లోను బయటకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఈ నెలలో జరిగే పది, ఇంటర్ సప్లిమెంట్ పరీక్షలకు బందోబస్తు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, ఆర్డీఓ రాజేంద్ర కూమార్, ఎఓ శ్రీదేవి, డీఎస్పీ నాగభూషణం, రవికూమార్, చీఫ్ సూపరిండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంఎల్ఏ శంకుస్థాపన

**మాడుగులపల్లి జూన్ 10 ( మనం న్యూస్ )** మాడుగుల పల్లి మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నూతన గ్రామపంచాయతీ భవనానికి నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి శంకుస్థాఫన చేశారు. ఆయన మాట్లాడుతూ మాడుగులపల్లి మండల కేంద్రంగా ఏర్పడడంతో, మండల ప్రజా పరిషత్ ఆఫీసు, మండల రెవెన్యూ ఆఫీసు, పోలీస్ స్టేషన్ లు రావడమే కాకుండా అనేక ఇతర కార్యాలయాలు ఏర్పాటు జరిగినాయి. అదేవిధంగా భవిష్యత్తులో మాడుగులపల్లి మండల కేంద్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి బిక్షపతి, నలగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ యాదవ్ , నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, స్థానిక ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు , కో ఆప్షన్ సభ్యులు మోషిన్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య,




సర్పంచ్ తూనం శోభ రవి, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

**హుజూర్‌నగర్,జూన్10,మనంన్యూస్ః**

పట్టణంలోని విష్ణు ఆసుపత్రిలో మహిళ గర్భసంచి ఆపరేషన్‌కు ఓ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా శనివారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లెడ్‌డోనర్ టీచర్ సులువ శ్రీనివాస్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ వ్యవస్థాపకులు పినపారాళ్ళ వంశీ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.



# కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత

**చింతపల్లి జూన్ 10(మనం న్యూస్):**

చింతపల్లి మండలం మధనాపురం గ్రామానికి చెందిన పల్లపు వెంకటమ్మ, గుద్దేటీ సుగుణమ్మ, భాగ్యమ్మలకు రూ.100116 ఒక్కరికీ, ముగ్గురికీ రూ.300498 కళ్యాణలక్ష్మి చెక్కులను బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఉడుత అక్రంయాదవ్ శనివారం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ........ ప్రజాసంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.



## యూత్ కాంగ్రెస్ అధ్యక్షత పదవిపై పునరాలోచన చేయాలి

**చింతపల్లి జూన్ 10(మనం న్యూస్):** చింతపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షత పదవిపై రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి కమిటీ పునరాలోచన చేయాలని యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఎండి.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. శనివారం చింత పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. అధ్యక్షత పదవి నియమించడానికి కనీస అర్హత కల్గి ఉండటంతో పాటు, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కల్గి ఉండి పార్టీలో చురుకుగా పాల్గొన్నవారికీ అధ్యక్షత పదవి ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఎండి.అన్వర్, రహీం, ఇమ్రాన్, అమీర్, ఎండి.వహీద్, కాసుల రాజు, బాదేపల్లి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## రజకులు లక్ష ఆర్థిక సాయానికి దరఖాస్తులు చేసుకోండి: సత్యనారాయణ

**వలిగొండ, జూన్ 10 (మనం న్యూస్):** మండలంలోని అన్ని గ్రామాల రజక కులస్తులకు ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం పొందడానికి ఈనెల 20 తారీకు లోపు దరఖాస్తులు చేసుకోవాలని రజక సంఘం మండల అధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ రజకులను కోరారు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు 18 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలలోపు కలిగి ఉండాలని వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాలలో ఒక లక్ష 50 వేలు. పట్టణ ప్రాంతాలలో 2 లక్షలు కలిగిన వారు అర్హులని ఈ ఆర్థిక సాయం కుటుంబంలో ఒకరికి మాత్రమే ఇవ్వబడుతుందని అన్నారు దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలు, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాస్ ఫోర్ట్ సైజ్ ఫోటో కాపీలను జతపరచాలని సూచించారు.

## తిరుమలగిరిలో దశాబ్ది ఉత్సవాల ర్యాలీ



**తిరుమలగిరి,జూన్10(మనం న్యూస్)ః** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుపరిపాలన దిన్సోవం సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతరాజు రాజనిరాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రఘునందన్‌రెడ్డి, కమిషనర్ శ్రీను, వార్డు కౌన్సలర్లు శ్రీలత, సరల, జ్యోతి, సరిత, ప్రియలత, కోఆప్షన్ నెంబర్ షకిల్, మండల నాయకులు నరోత్తంరెడ్డి, కుదురుపాక రాములు, మన్నె లక్ష్మణ్, సందీప్‌నేత, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటిఆర్ ను కలిసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్,జూన్ 10,(మనం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు కల్వకుంట్ల తారక రామారావుని హైదరాబాద్ లో



నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చిట్యాల, నకిరేకల్ మున్సిపాలిటీలోనీ పలు పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చెయ్యాలని కోరారు.

8 మనం
Follow : @Manamnews
ఆదివారం | నల్లగొండ
11 | 06 | 2023
www.manamnews.com
epaper.manamnews.com
నల్లగొండ

# తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జాజిరెడ్డిగూడెం, జూన్10(మనం న్యూస్):** ఈనెల 18న ఉస్మానియా యూనివర్సిటీ ఓయూలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థి ఉద్యమ నాయకుడు, మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. శనివారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఎవరి కోసం చేస్తున్నారన్నారు. తెలంగాణలో తెలంగాణ విద్యార్థి అమరువీరులకు నివాళులర్పించక పోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం జీవితాలు త్యాగం చేసిన ఉద్యమకారులు చుక్క రామయ్య, ఆర గోపాల్, గద్దర్, విమలక్క, ప్రొఫెసర్ నాగేశ్వర్, అందెశ్రీ, జయరాజ్, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ వరవరావు వేణుగోపాల్‌రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర కోసం మరి ఎందరో ఆత్మబలి దానాలు చేసిన ఉద్యమకారులను మర్చిపోయిన ప్రభుత్వానికి తగిన బుద్ధి చేప్తామన్నారు. ఈకార్యక్రమంలో మీసాల మహేష్, ఆకారపు మణికుమార్, పేరాల ప్రవీణ్ పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: బీఆర్ఎస్ జిల్లా నాయకులు పులిరాజ్ గౌడ్

**చింతపల్లి జూన్ 10(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాదేపల్లి పులిరాజ్ గౌడ్ అన్నారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలో లబ్ధిదారులతో కలిశారు. ఈ మేరకు చింతపల్లి మండలంలో ఒక్కరోజు 124 మందికికళ్యాణలక్ష్మీ చెక్కులు దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేయడం చాలాసంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ చొరవ తీసుకోవడం వల్లఅర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు కావడం జరుగుతుందన్నారు.ఈ మేరకు సీఎం కేసీఆర్, రవీంద్రకుమార్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# ఘనంగా ఎటుజడ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**సూర్యాపేట టౌన్ జూన్ 10 మనం న్యూస్:** పట్టణంలోని ఎంజి రోడ్డు నందు గల ఎటుటుజడ్ షాపింగ్ మాల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వస్త్ర వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గండూరి శంకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాశ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ వేడుకలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో షాపింగ్ మాల్ నిర్వాహకులు కొత్త రమాశివ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, మొరిశెట్టి శ్రీనివాస్, తోట శ్యామ్, జ్యోతికరుణాకర్, వల్దాస్ జానీ, కౌన్సిలర్ అభినయ్, తదితరులు పాల్గొన్నార




# ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ముగింపు

**సూర్యాపేట టౌన్ జూన్ 10 మనం న్యూస్:** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చేపల ఆహార మేళ చివరి రోజు శనివారం ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు రకాల చేపల ఆహారాలు రుచి చూశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రూపేందర్ సింగ్, సిబ్బంది సుమలత, సాయి, విజయ్, జనార్థన్, శైలజ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామదేవత బంగారు మైసమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి



**సూర్యాపేట టౌన్ జూన్ 10 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ ఆసుపత్రి సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ నందు గ్రామదేవత బంగారు మైసమ్మ ఆలయ నిర్మాణానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో గ్రామ దేవతలను పూజించుకోవడం పూర్వీకుల కాలం నుండే వస్తుందని, బంగారు మైసమ్మ ప్రజలందరిని సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, శైలేష్, వెంకట్, సతీష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**తిరుమలగిరి జూన్ 10 మనం న్యూస్:** మండల పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగాల దేవయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు శనివారం స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న భట్టి పాదయాత్ర

## కేక్ కట్ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు..

**కరకగూడెం, జూన్ 10( మనం న్యూస్ ) :** సీఎల్పీ నేత బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ 1000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదిలాబాదు నుండి ఖమ్మం వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలన వ్యతిరేకంగా, కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని మండుటెండలు, వర్షాలు సైతం లెక్కచేయకుండా పాదయాత్రను మొదలుపెట్టి ఇప్పటికీ 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకొని, పాదయాత్రకు ప్రజాదరణ పెరిగిపోతుందని అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకట రత్నమ్మ,మండల నాయకులు కోరగట్ల విశ్వనాథం,షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు..